అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 04 ఫిబ్రవరి 2023

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఏనుగు సంతోష్‌రెడ్డి, కార్యదర్శి నాగన్నగారి నడిపి మల్లారెడ్డి, కోశాధికారి ఆకిటి గంగారెడ్డి, సహాయ కార్యదర్శి సామ రవీందర్‌రెడ్డి, సలహాదారులు ధర్మగారి పెద్దమల్లారెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం మండలాధ్యక్షులు నాగన్నగారి నరేందర్‌రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు నాగన్న గారి చిన్న మల్లారెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.


ఎన్నికైన కమిటీ సభ్యులు

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధుల కేటాయించాలి

నవతెలంగాణ-బోధన్

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహి ంచి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అరకొర నిధులతో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి చెందడం అసాధ్యమని, రాష్ట్ర బడ్జెట్‌లో కనీసంగా 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు సుభోద్, నాయకులు నవీన్, కష్ణ, కోటేశ్వరరావు, బోధన్ మండల నాయకులు ముత్తాలిప్, ఫయాజ్ అలీ పాల్గొన్నారు.

కరెంట్ ఎప్పుడొస్తదో..?

- కరెంటు కోత.. రైతుల గోస
- సమయపాలన లేని కరెంటుతో సాగుకు ఇబ్బందులు
- రోజుకు ఐదారుగంటలే సరఫరా


కరెంట్ సరఫరా లేక నీళ్లు పోయని బోరు

నవతెలంగాణ-బోధన్

కరెంట్ ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి నెలకొంది. సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పాలకుల మాటలు నీటిమూటలే అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు కనీసంగా ఐదారు గంటల పాటు సైతం కరెంట్ సరఫరా కావడం లేదని, దీంతో కరెంట్ ఎప్పుడు వస్తదో తెలియక పొద్దంత పొలం వద్దనే పడిగాపులు కాయాల్సి వస్తోందని వాపోతున్నారు. బోర్లపై ఆధారపడి సాగు చేసుకుంటున్న చోట.. కరెంట్ లేకపోవడంతో బోర్లు నడవక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, ఉదయం 5 నుంచి సాయంత్రం 7 గంటల వరకూ త్రీ ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా బోధన్ మండలం సాలూర సబ్‌స్టేషన్ ఎదుట రైతులు శుక్రవారం పెద్దఎత్తున రాస్తారోకో చేపట్టడం గమనార్హం.

ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతులకు ప్రతి సీజన్లో సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో భాగంగా రైతులు బోధన్ నియోజకవర్గంలో 82 వేల 420 ఎకరాలలో వరి నాట్లు సాగు చేశారు. 16492 ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారు. యాసంగి సీజన్ పంటలకు రైతులు పూర్తిగా బోరు బావులపై ఆధారపడి వరి, శనగ పండిస్తున్నారు. కానీ సరిపడా విద్యుత్ సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కరెంటు ఏ సమయానికి వస్తుందో తెలియక కరెంటు కోసం పడిగాపులు కాయవలసి వస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుతడి పంటల సాగు కోసం స్రింకర్‌లు ఏర్పాటు చేసుకున్న రైతులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు.

పనులు మానుకొని కరెంట్ కోసం ఎదురుచూపులు..

రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేస్తుంటే సమయానికి కరెంటు రాక ఇబ్బంది పడుతున్నారు. దాంతో ఇతర పనులు మానుకొని కరెంటు కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం, సాయంత్రం 5-6 గంటలపాటు మాత్రమే కరెంటు వస్తుందని మిగతా సమయం కరెంటు లేక బోరు బావులు నడుస్తలేవని రైతులు వాపోతున్నారు. దాంతో పంటలకు సరిపడా సాగునీటి విడుదల చేయకపోవడంతో ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కరెంటు సరఫరా విషయమై విద్యుత్ శాఖ అధికారులను అడిగితే ఉన్నత అధికారుల ఆదేశం మేరకే త్రీ ఫేస్ కరెంటు వేస్తున్నామని మిగతా వివరాలు మాకు తెలియవని సమాధానం ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కరెంటు అధికారుల నిలదీతలు..

ఎంతో శ్రమించి పంటలు సాగు చేస్తుంటే అధికారులు సమయం సందర్భం లేకుండా కరెంటు కోతలు చేస్తున్నారని పది రోజుల క్రితం హున్స సబ్ స్టేషన్ విద్యుత్ అధికారులను మందర్న, ఖాజాపూర్ గ్రామంలో రైతులు కరెంటు కోతలపై నిలదీశారు. అంతేకాకుండా రైతులకు సరిపడా కరెంట్ సరఫరా చేయాలని ఘేరావ్ చేశారు. కాగా స్థానిక అధికారులు.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరెంట్ సరఫరా చేస్తున్నట్టు సమాధానం ఇస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి కరెంట్ సమస్యను తీర్చి ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిరంతర కరెంట్ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


రాస్తారోకో చేపట్టిన రైతులు

పంటలకు నిరంతరం కరెంటు సరఫరా చేయాలి

బుచ్చల్ వార్ రవి. హున్స సొసైటీ చైర్మన్



రైతులు యాసంగి సీజన్‌లో భాగంగా బోరు బావులపై ఆధారపడి వరి సాగు చేస్తున్నారు. అధికారులు ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిరంతరంగా కరెంటు సరఫరా చేయాలి. ప్రభుత్వం రైతులకు అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పడం మాని ముందుగా రైతులకు సమయాను సారంగా త్రీఫేస్ కరెంటు నిరంతరంగా సరఫరా చేయాలి. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం.



వరికి మొగి

- వాతావరణంలో మార్పులు, చలి తీవ్రతతో ఆశిస్తున్న పురుగు
- ముందస్తు నాట్లు వేసిన చోట వ్యాప్తి
- ఎర్రబడి కుళ్లుతున్న వరి కొనలు
- పంటలో ఎదుగుదల లోపం.. దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం

నవతెలంగాణ-లింగంపేట్

యాసంగిలో ముందస్తు వరి నాట్లు వేసిన చోట పంటకు మొగి పురుగు ఆశించింది. వాతావరణంలో మార్పులు, చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో మొగి పురుగు వేగంగా ఆశిస్తుంది. జిల్లాలో మొదట గాంధారి మండలంలో గుర్తించగా.. మరిన్ని మండ లాలకు విస్తరిస్తోంది. దీంతో వరి కొనలు ఎర్రబడి కుళ్లిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాపోతున్నారు. కాగా నివారణ చర్యలపై పలు చోట్ల వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. యాసంగిలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 31 వేల ఎకరాలలో వరి సాగు అవుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు సుమారు 1 లక్ష 80 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. అయితే నాట్లు ఇంకా కొనసాగుతుం డటంతో విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది.

ముందస్తు నాట్లతో మొగి బెడద

యాసంగిలో బోరు బావుల వద్ద చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో ప్రాజెక్టు ప్రాంతాల్లో ముందస్తుగా పలువురు రైతులు వరినాట్లు వేశారు. నవంబర్ రెండో వారం నుంచి నాట్లు జోరుగా సాగాయి. అయితే డిసెంబర్, జనవరి నెలల్లో వాతావరణంలో మార్పులతో పాటు చలి తీవ్రంగా ఎక్కువగా ఉండటంతో వరికి మొగి పురుగు ఆశించింది. జిల్లాలో ముందుగా గాంధారిలో విస్తరించినట్టు వ్యవసాయాధి కారులు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 13 వేల నుంచి 14 వేల ఎకరాల్లో మొగి పురుగు సోకినట్టు వ్యవసాయాధి కారులు పేర్కొం టున్నా. క్షేత్రస్థాయిలో మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరించి నట్టు సమాచారం.



ఎదుగుదల లోపం.. కుళ్లుతున్న కొనలు

మొగి పురుగు సోకితే వరిలో ఎదుగుదల లోపంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో పాటు వరి కొనలు ఎర్రబడి కుళ్లిపోతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేపట్టగా.. ఆదిలోనే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నివారణకు పలు సూచనలు

ప్రస్తుత యాసంగి వరి పంటలో మొగి పురుగు ఉధృతి ఎక్కువగానే ఉంది. దీనికి ముఖ్య కారణం వర్షాకాలం పంట తరువాత నేలను దున్నకుండా పంట వేసిన చోట సైతం వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్టు వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. నేలను దున్న కుండా యాసంగి పంటకు నేరుగా దమ్ము చేయడంతో మొగి పురుగు పూప నేలలో జీవించి ఉండి, ఈ పూప నుండి బయటకి వచ్చిన మొగి రెక్కల పురుగు వరి నారుమళ్లపై గుడ్లు పెడుతాయి. రైతులు వరి నారుమళ్ల పైన నాటు వేయడానికి 3 నుండి 4 రోజులు లేదా ఒక వారం రోజుల ముందు 2.5 మిల్లీ లీటర్ల వేప నూనె ఒక లీటర్ నీటికి కలిపి నారు పై పిచికారి చేయడం వలన ఈ మొగి పురుగు యొక్క గుడ్లు అనేది కుళ్ళిపోయి నాటు వేసిన 45 రోజుల వరకు మొగి పురుగు బెడద నుండి పంటను కాపాడుకోవచ్చు. లేదా నాటు వేసే సమయంలో వరి నారు కొనళ్ల తుంచి వేయడం వల్ల కొద్ది వరకు మొగి పురుగు నివారించవచ్చు. నాటు వేసిన వరిలో నాటు వేసిన 15 రోజులకు మొగిపురుగు నివారణ కోసం రైతులు కార్తాఫ్ హైడ్రాక్లోరైడ్ 4గ్రా గుళికలు ఎకరాకు 8 కిలోలు చొప్పున ఇసుకలో కలిపి చల్లాలి. రైతులు గుళికలు చల్లేటప్పుడు వరి పంటలో నీరు తక్కువగా అంటే కాలు అడుగులలోకి నీళ్ల వచ్చే విధంగా ఉంచి గుళికలు చల్లాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గుళికలు చల్లినప్పుడు ఉన్న నీళ్ల అదే మడిలో ఇంకేటట్లు చూడాలి, లేదా క్లోరో పైరిపాస్ 50 ఈసీ 500 మిల్లి లీటర్లు లేదా లాండ సైహలోత్రిన్ 250 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేయడం వల్ల కూడా మొగి పురుగును నివారించవచ్చని చెబుతున్నారు. కాగా మొగి నివారణపై వ్యవసాయశాఖాధికారులు పలు చోట్ల క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సూచనలి స్తున్నాయి. వరి పరిశోధన కేంద్ర, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు దోమకొండ, భిక్కనూర్, రాజంపేట్, మాచారెడ్డి మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలించి పలు సూచనలు చేశారు.

మొగి తగ్గడం లేదు

రాజాగౌడ్. పర్మల్ల

ఉన్న మూడు ఎకరాల్లో వరి సాగు చేస్తే మొగి పురుగు సోకింది. మందులు పిచికారి చేసినా ఇప్పటి వరకు తగ్గలేదు. ప్రస్తుతం వ్యవసాయ అధికారుల సూచన మేరకు మందులు వాడుతున్నా. పురుగు బెడద ఇలాగే ఉంటే పెట్టుబడి రావడం కష్టంగా మారే అవకాశాలు ఉన్నాయి.

5 ఎకరాలకూ సోకింది

దేశనాయక్. బోనాల్ తండా

5 ఎకరాలు వరి పంట వేయగా మొగి పురుగు సోకింది. ఎన్ని మందులు పిచికారి చేసినా తగ్గడం లేదు. ఇప్పటికే మందుల కోసం పదివేల రూపాయలు ఖర్చు పెట్టాను.

నిన్న కాంగ్రెస్.. నేడు బీజేపీలోకి

- ఎల్లారెడ్డిలో చేరికల రాజకీయం


మొన్న కాంగ్రెస్‌లో చేరిక..


నిన్న బీజేపీలో చేరిన సర్పంచ్ సత్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం లోని రుద్రారం గ్రామ సర్పంచ్ సత్యం రెండు రోజుల క్రితం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మదన మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తాజాగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయా పార్టీల చేరికల రాజకీయంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అంగన్వాడీ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

నవతెలంగాణ-జుక్కల్

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను అసెంబ్లీలో చర్చించి, నిధులు కేటాయిం చాలని, సమస్యలను పరిష్కరించాలని జుక్కల్ సీఐటీయూ నాయకుడు సురేష్ గొండ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్‌వాడీ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారని, 40 ఏండ్లుగా ఐసీడీఎస్‌లో పని చేస్తున్నారని, ప్రభుత్వాలు మారినా కనీసం వీరికి పీఎస్, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యో గ భద్రత, చట్టభద్రత సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి, కర్నాటక ప్రభుత్వ ఉగ్యోగులుగా గుర్తించారని పేర్కొన్నారు. తెలంగాణలో ఎటు వంటి సౌకర్యాలు కల్పించకపోగా, అంగన్‌వాడీ టీచర్లకు ప్రగతిభవన్‌కు పిలి పించుకొని ఇచ్చిన హామీలు మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో వీరి సమస్యలపై చర్చించి పరిష్కరించాలని డిమాండ్ కోరారు.

పెండ్లి చేసుకోమన్నందుకు యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పెండ్లిచేసుకోమన్నందుకు తీవ్ర మనస్తాపానికి గురై ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మల్లారం గండిలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం వెలుగుజూసింది. రూరల్ ఎస్ఐ లింబాద్రి వివరాల ప్రకారం.. సాలూర మండల కేంద్రానికి కాసరెల్లి రాజు (30) పెండ్లిలో డెకరేషన్ చేసుకొని జీవిస్తున్నాడు. పెండ్లి చేద్దామని కుటుంబీకులు సంబంధాల కోసం ఆరా తీస్తుండగా.. తనకు పెండ్లి చేసుకోవడం ఇష్టం లేదని చెప్పాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మల్లారం గండి అటవీ ప్రాంతంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి తల్లి సుభద్ర ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. కాగా ప్రేమ వ్యవహారంతోనే యువకుడు బలవన్మరణానికి పాల్పడినట్టు స్థానికులు పేర్కొంటున్నారు.

రికార్డుల తనిఖీ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రామారెడ్డి, ఇస్సన్నపల్లిలో గల అంగన్వాడీ కేంద్రాలను కామారెడ్డి సీడీపీఓ శ్రీలత శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులతోపాటు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలిం చారు. విద్యార్థుల వివరాలు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలపై ఆరా తీశారు. అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులున్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం
ఐక్యంగా ఉద్యమిద్దాం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేశ్‌బాబు
- గుడిసెల జాగా కోసం 9న హైదరాబాద్‌కు తరలివెళ్దామని పిలుపు
- దరఖాస్తులతో మున్సిపల్ కార్యాలయానికి తరలి వచ్చిన ప్రజానీకం

నవతెలంగాణ-కంఠేశ్వర్

డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. గుడిసెల జాగ కోసం ఈ నెల 9వ తేదీనా చలో హైదరాబాద్‌కు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి, కమిషనర్ చిత్రా మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల సొంతింటికల నెరవేరుస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ జిల్లాలో నీటి మీది మూటల తయారయ్యిందని ఎద్దేవా చేశారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రజలకు పంపిణీ చేయలేని స్థితిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండడం సిగ్గుచేటని అన్నారు. కేవలం నిజామా బాద్ నగరంలోని పదివేలకు పైగా అర్హులు ఉన్నట్లు ప్రకటించిన అధికారులు అందుకు అను గుణంగా, నిధులు సమకూ ర్చడంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే విఫలం అయ్యారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో అర్బన్ ఎమ్మెల్యే ఇండ్ల స్థలాల కోసం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులను డిమాండ్ చేయాలని సూచించారు. ఇండ్ల స్థలాల సాధన కోసం ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.


మున్సిపల్ ఎదుట చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న రమేశ్‌బాబు


అనంతరం సీఐటీయూ నగర కన్వీనర్ మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలందరూ ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల రుణం దక్కేవరకు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయని వాటిని పేద ప్రజలకు పంచి పెట్టాల్సింది పోగా కబ్జాదారులు కబ్జా చేస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే, ఇండ్ల స్థలాల భూస్వాదిన ఉద్యమానికి కూడా వెనకాడబోమని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఏండ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి జీవో నెంబర్ 58 ప్రకారం రెవెన్యూ అధికారులు సర్వే చేసినప్పటికీ వాటిని క్రమబద్ధీకరించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం సెల్ఫ్ అసిస్మెంట్ టాక్స్ కింద దరఖాస్తు చేసుకున్న 100 గజాలలోపు ఉన్నవారి వాటిని సైతం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రద్దు చేయడం సరి అయింది కాదని, విచారణ జరిపి వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బెజగం సుజాత, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, అధ్యక్షులు నరేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్వాల నరసయ్య, వృత్తిదారుల సంఘం నాయకులు ధ్యారంగుల కృష్ణ ఆవాజ్ నాయకులు మునీర్ హైమద్, షేక్ అబ్దుల్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్లు కొన్నా.. ఎన్‌వోసీ ఇవ్వట్లేదు

- పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధితుల ఆందోళన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీలో 50 సంవత్సరాల కింద ప్లాట్లు కొనుగోలు చేసిన ఇప్పటివరకు ఎన్వోసీ ఇవ్వడం లేదని బాధిత వ్యక్తులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. 1971లో ప్లాట్‌ను కొనుగోలు చేసుకుని రిజిస్టర్డ్ చేసుకున్నామని, కానీ దుకాణాలు, గోదాంలు కట్టుకునేందుకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మాత్రం ఇవ్వలేదన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అల్జాపూర్ చంద్రప్రకాష్, కార్యదర్శి మల్లికార్జునులు మాట్లాడుతూ... వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు ఎన్ఓసి ఇవ్వలేదని, తద్వారా దుకాణాలు, గోదాంల నిర్మాణాలు జరగలేదని అన్నారు. దీంతో ఎటువంటి అభివృద్ధి కాలేదని తెలిపారు. పట్టణ ఏఎంసీ 62 ప్లాట్ల రిజిస్టర్ అయినవారు గత నెల 17న జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెట్ కమిటీ అధికారి, ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ సెక్రెటరీకి దుకాణాలు, గోదాం లు కట్టేందుకు పెర్మిషన్ ఇవ్వాలని విన్నవించామన్నారు. ఎటువంటి జవాబు రానందుకు ప్లాట్లను సర్వే చేయించటానికి పూర్తి రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్, ప్రస్తుత ఈసీలతో వెళ్లగా అడ్డుకుని దుర్భాశలాడి బయటికి నెట్టివేశారని తెలిపారు. 62 ప్లాట్ లలో వెంటనే ఎన్ఓసి ఇచ్చి, నిర్మాణాలకు వ్యాపారాలు చేసుకునటకు అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్జాపూర్ దేవేందర్, సలహాదారులు, రాజు, శర్మ భూమయ్య, ముక్క రాధకిషన్, సంతని అశోక్, బచ్చు సంతోష్, అల్జాపూర్ గంగాధర్ పాల్గొన్నారు.


డాక్యుమెంట్‌లు చూపుతున్న కొనుగోలు చేసిన వారు

పశువుల కొట్టం దగ్ధం

- మంటల్లో కాలిపోయిన రెండు గేదెలు, ఓ దూడ
- సుమారు రూ.లక్ష ఆస్తినష్టం

నవతెలంగాణ-దోమకొండ



పశువుల కొట్టం పూర్తిగా దగ్ధమైంది. కాగా కొట్టంలో ఉన్న రెండు బర్రెలు, ఓ దూడ మంటల్లోనే కాలిపోయాయి. ఈ ఘటన మండలంలోని ముత్యంపేట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ముత్యంపేట గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటి తన వ్యవసాయ బావి వద్ద గల పశువుల కొట్టంలో రెండు గేదెలు, ఓ దూడను కట్టేసి ఉంచాడు. అయితే గురువారం రాత్రి 10 గంటల సమయంలో ప్రమాదవశాత్తు కొట్టానికి నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది. దీంతో కొట్టంలో ఉన్న గేదెలు, దూడ పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు కుమ్మరి వెంకటి ఆవేదన వ్యక్తం చేశాడు.

విలేకరులు కావలెను

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి, సామాజిక స్పృహతో స్పందించే ఉత్సాహం.. అవినీతి, అక్రమాలను వెలికితీసే ధైర్యం, ప్రశ్నించేతత్వం, ప్రజాసమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా..? ఆ అవకాశాన్ని 'నవతెలంగాణ' కల్పిస్తోంది. ఖాళీ మండలాల్లో భర్తీకి ఆహ్వానిస్తోంది

ఖాళీ మండలాలు

నిజామాబాద్ జిల్లా	కామారెడ్డి జిల్లా
1. బోధన్‌టౌన్	1. కామారెడ్డి రూరల్
2. వేల్పూర్	2. బాన్సువాడ రూరల్
3. బాల్కొండ	3. మాచారెడ్డి
4. రుద్రూర్	4. బీర్కూర్
	5. బీబీపేట్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేసేందుకు డిజైనర్, కామారెడ్డి, బాన్సువాడ కేంద్రాలుగా పనిచేసేందుకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.

ఇంటర్వ్యూ తేదీ : 12.02.2023
సమయం : ఉదయం 11 గంటలకు
అడ్రస్ : నవతెలంగాణ దినపత్రిక కార్యాలయం సుభాష్‌నగర్. ఎస్‌బిఐ పక్కన, నిజామాబాద్.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9494573764, 9490099408

కలెక్టర్‌ను కలిసిన ఎంఈవోలు

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును ఎంఈఓల బృందం శుక్రవారం కలిసి అభినందనలు తెలిపింది. కార్యక్రమంలో మాక్లూర్ ఎంఈఓ రాజ గంగారెడ్డి, ఆర్మూర్ ఎంఈఓ రాజగంగారం, జక్రాన్‌పల్లి ఎంఈఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఎంఈఓ రామారావు, మోర్తాడ్ ఎంఈఓ ఆంధ్రయ, భీంగల్ ఎంఈఓ స్వామి, వేల్పూర్ ఎంఈఓ వనజ, వర్ని ఎంఈఓ శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల కోసం పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం శుక్రవారం పరిశీలించారు. సర్పంచ్ సక్కారం అశోక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల వేయాల్సిన వార్డులను పరిశీలించి గుర్తించారు. ఈ సందర్భంగా రూ.30లక్షలను ఇందిరమ్మ కాలనీకే పూర్తిగా వినియోగించాలని కాలనీ వాసులు సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులను కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రమ్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ దేవేందర్, నాయకులు తోట అప్పయ్య, ఏనుగు గంగారెడ్డి, జి. రాజు, నర్సయ్య, పార్వతి రాజు, బైకానీ రాజు, బి. మోహన్, బాశెట్టి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

- ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదున్నర లక్షలు రుణం మంజూరు చేయండి
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజా సంఘాల ఐక్యవేదిక పోరాట కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న స్థలానికి ఐదున్నర లక్షలు లోన్ మంజూరు చేయాలని శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లెపు వెంకటేష్ మాట్లాడుతూ ఇండ్లు లేక అనేక అవస్థలు పడుతున్న నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇస్తానని ఎనిమిదేండ్లు గడిచిపోయిందన్నారు. ఇల్లు కిరాయి కట్టలేక పిల్లలను చదివించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని, ఖాళీ స్థలాలున్నవారికి ఐదున్నర లక్షలు ఇవ్వాలని, పేదలు నివాసం ఉంటున్న వాటికి పట్టాలు ఇవ్వాలని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి పేదలకు ఇల్లు ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ సెక్రెటరీ సిద్దాల నాగరాజు, వికలాంగుల ఐక్యవేదిక నాయకులు కుల్దీప్ శర్మ, ఐద్వా నాయకులు సరస్వతి, మస్రత్ బేగం, రేచల్ జ్యోతి, వృత్తిదారుల సంఘం నాయకులు సాయిలు, కేవీపీఎస్ నాయకులు అంబులెన్స్ రాజు, ఓంకార్, సీఐటీయూ నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవీపేట్ :అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజా తంత్ర మహిళ విభాగం జిల్లా కార్యదర్శి సబ్బని లత మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ రేటును పెంచుతూ మధ్యతరగతి వారి నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఏసిడి అంటూ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, వడ్డెర వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



నవీపేట్‌లో ధర్నా చేస్తున్న పేదలు

మాక్లూర్: పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లనిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షలు మంజూరు మంజూరు చేయాలని కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ.. పేదలకు ఇంటి స్థలం ఉన్నవారికి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు ఇస్తానని ప్రభుత్వం చెప్పిందన్నారు. చాలా మంది ఇల్లు లేని వారు ఉన్నారని సర్వేలో తెలిసిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. ఐదు



మాక్లూర్ :వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-ధర్పల్లి



మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక నవీన్ గురువారం నుండి కనిపించడం లేదని కుటుంబీకులు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి శుక్రవారం తెలిపారు. నవీన్ బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో తన అన్న దుబ్బాక శ్రీనివాస్ ఇంటికి వచ్చి పడుకొన్నాడని చెప్పారు. ఉదయం ఆరుగంటల ప్రాంతంలో నిద్రలేచి చూసే సరికి కనిపించక పోవడంతో చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో సమాచారం తెలుసుకున్నప్పటికీ ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇఫ్తార్ విందు డబ్బులు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గత సంవత్సరం రంజాన్ ఇఫ్తార్ విందు డబ్బులను మండలంలోని అన్ని మజీద్ కమిటీలకు కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ శుక్రవారం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా అందరికి చెక్కులు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వైస్ ఎంపీపీ మరియు టిఆర్ఎస్ నాయకులు మజీద్ సదార్ సాబ్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచు దంపతులకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో స్వామి భాయ్ బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ మాదరి లతా దేవరాజ్, మాజీ సర్పంచ్ మాదరి దేవరాజ్ ని పూలదండ, శాలువాతో సన్మానించి మోమెంటో అందజేశారు. గ్రామ యువకులు, పెద్దలు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణంలో సన్మానం చేశారు.

అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రజల విరాళాలతో మండలకేంద్రంలోని పాఠశాలలో అదనపు గదులు నిర్మాణంకోసం శుక్రవారం సర్పంచ్ దంపతులు, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు భూమి పూజ చేశారు. దాతలు పైపుల రాజిరెడ్డి, డాక్టర్ బసంత్ రెడ్డి, డాక్టర్ సుభాష్, అశోక్ రెడ్డి, రిటైర్డ్ పీటీ ఉమామహేశ్వర్ రెడ్డి, కట్కం వినాయక్ రెడ్డి, రిటైర్డ్ డీఈ రాజేశ్వర్ రెడ్డి, జెండా క్రిష్ణ శర్మ పంతులు, పీఆర్‌టీయూ నాయకులు మోహన్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు, సొసైటీ చైర్మన్, స్కూల్ ఛైర్మెన్, కో ఆప్షన్, మాజీసర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, క్యాషియర్లు, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు సిగ్గుచేటు



వినపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటని పట్టణానికి చెందిన జర్నలిస్టులు అన్నారు. భువనగిరి జిల్లాలోని మోత్కూరులో నవ తెలంగాణ విలేఖరిపై జరిగిన దాడిని జర్నలిస్టులు ఖండిస్తూ దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వేణు గోపాల్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ముత్యం, సొక్కల తిరుపతి, సునీల్ మాట్లాడుతూ.. నిజాన్ని నిర్భయంగా రాసిన యాదగిరి అనే జర్నలిస్టుపై ఓ ప్రజా ప్రతినిధి దాడి చేయడం అమానుషమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సందీప్, చేతన్, సురేష్, వినోద్ కుమార్, అరుణ్, వినోద్, చిన్న, గణేష్ గౌడ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూతన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో తెలంగాణ టీచర్స్ యూనియన్ 2023 డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు పెంట జలందర్, ప్రధాన కార్యదర్శి లాలీకర్ రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లచ్చిరామ్, సభ్యులు మాలకొండయ్య, గోవర్ధన్, రవీందర్, మంగురాం, గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని బాబాపూర్, బాబానగర్, మెండోరా గ్రామాలకు చెందిన పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం అందజేశారు. వివిధ కారణాలతో చికిత్సలు పొందిన పలువురికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సీఎం సహాయనిధి కింద మంజూరు చేయించారు. కార్యక్రమంలో జెడ్పీటీసి చౌట్‌పల్లి రవి, యంపిపి ఆర్మూర్ మహేష్ , పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యంపిటీసిలు గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

కేర్ టేకర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర శివారులోని నాగరంలోగల గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో పొరుగు సేవల పద్ధతిన తాత్కాలిక కేర్ టేకర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి.సంపత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 వరకు చేసుకోవాలని, బ్యాచిలర్ ఆఫ్ డిగ్రీలో హెూటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కళాశాలలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదంతో ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

సర్వేనెంబర్ వారీగా పంటల నమోదు ఉండాలి

- జిల్లా వ్యవసాయ అధికారి
- పంటల నమోదు పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్ గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్ వారీగా పంటల నమోదు పక్కగా వుండాలని సూచించారు. వరిలో ప్రస్తుతం మోగి పురుగు ఆశించినట్లు, జింకు లోపం ఉన్నట్లు గుర్తించారు. మోగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 2గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. జింక్ లోపం నివారణకు చిలేటెడ్ జింక్ 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. సస్యరక్షణ చర్యలను, జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఆయన వెంట భీంగల్ ఏడిఏ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారిని బద్దం లావణ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేశ్, రైతులు, తదితరులు ఉన్నారు.



కమ్మర్‌పల్లి : పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

(వేల్పూర్)ఆర్మూర్ :రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మండలంలోని అంక్సాపూర్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో పంటలసాగు, శాఖ పనులపైన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఈ ఓ లు ప్రతి రైతు పంట నమోదు చేయాలని సూచించారు.కాలువలు, బోర్ బావుల కింద పంటల స్థితి గతులు ఏఈఓలు పరిశీలించాలని అన్నారు. పంటల వివరాలను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. పంటల్లో చీడపీడల నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకే పురుగు మందులు వాడటం మంచిదని సూచించారు.

సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలపారు. కార్యక్రమంలో భీంగల్ ఏడీఏ మల్లయ్య , వేల్పూరు మండల వ్యసాయాధికారి నర్సయ్య, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- రూరల్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పద్మశాలి సంఘం ఎన్నికలు శుక్రవారం ఇందల్ వాయి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ ఎన్నికలు అధ్యక్షులు పుల్గం హన్మండ్లు, ఉపాధ్యక్షులు యాదగిరి, జనరల్ సెక్రెటరీ లోలం జగదీష్ నిర్వహించారు. వీరితో పాటు ఏడు మండలాల పద్మశాలి సంఘల అధ్యక్షులు, పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ రూరల్ వర్కింగ్ అధ్యక్షులుగా ఇందల్ వాయి మండలంలోని గన్నరం గ్రామానికి చెందిన చిలివేరి గంగా దాస్, రూరల్ అధ్యక్షులుగా ఇందల్ వాయి మండలంలోని అమ్సన్ పల్లికి తన్నీరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి శేఖర్, వైస్ ప్రెసిడెంట్‌గా కట్కం రాజ్ కిషన్, కోశాధికారిగా తిర్మన్‌పల్లి మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, సహాయ కార్యదర్శిగా నూకల రమేష్, ప్రచార కార్యదర్శి గా వెనుగందుల నరేష్, అధికార ప్రతినిధిగా పెండ్యాల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గురుడు ముత్తన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని కోరుతూ త్వరలో మంత్రులకు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలను అందజేస్తామని తెలిపారు. కమిటీ హాలు నిర్మాణం కోసం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకువెళ్లి పుర్తి చేయిస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను పూలమలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిర్మన్ పల్లి ఎంపీటీసీ చింతల దాస్, డాక్టర్ సామల రాజేష్, శేఖర్ తోపాటు నియోజకవర్గం లోని పద్మశాలీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి శేఖర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతూ నిజామాబాద్ రూరల్ గ్రామీణ పద్మశాలి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపతి శేఖర్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదగడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పద్మశాలి జిల్లా యువజన ఉపాధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్ గ్రామీణ మాజీ అధ్యక్షులు లోలం జగదీశ్వర్, మండల ఉపాధ్యక్షులు గుడ్ల మోహన్, మాజీ యువజన అధ్యక్షుడు మండల బొద్దుల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు .

బంజార భవనానికి నిధులు కేటాయించండి

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను కలిసిన నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ జిల్లా బంజారా భవన నిర్మాణానికి త్వరలో భూమిపూజ చేయనున్నట్టు నాయకులు తెలిపారు. శుక్రవారం పలువురు నాయకులు ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లో కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోని పాంగ్రాలో నాలుగు కోట్ల పదిలక్షల రూపాయల నిధులతో బంజారా భవనం నిర్మించనున్నట్టు తెలిపారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, టీఎస్ఆర్టీసి చైర్మన్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ శాసనసభ్యులు బిగాల గణేష్ గుప్తాను కలిసి నిధుల మంజూరుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి జరుగుల మోహన్ నాయక్, జీహెచ్ఎంసి ఎస్ఈ మోహన్ సింగ్ నాయక్, ట్రాన్స్ పోర్ట్ కమిషన్ కమిషనర్ పాండు రంగారావు నాయక్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్వాయి ఎంపీపీ బాధావత్ రమేష్ నాయక్, నిజామాబాద్ మండల ఎంపీపీ బానోత్ ప్రేమ్ నాయక్, మోపాల్ మండలం ఎంపీపీ కన్నీరాం నాయక్ , సిరికొండ ఎంపీపీ రాజేందర్, సిరికొండ జడ్పిటిసి మాన్‌సింగ్ నాయక్, మోపాల్ జడ్పిటిసి నరేష్ నాయక్, నిజామాబాద్ జిల్లా బంజారా నాయకులు శ్రీహరి నాయక్, ఆర్ మోహన్ నాయక్, ఏవో గంగారాం నాయక్, ఎస్ఐ దేవి సింగ్ నాయక్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలిసిన నాయకులు

వీఆర్ఏలకు పే స్కేల్ అమలుచేయాలి



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

నవతెలంగాణ-మోపాల్

వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, 55 సంవత్సరాలున్న వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ క్యాంపు ఆఫీస్‌లో పీఏకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ..వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 80 రోజుల సమ్మె కాలపు జీతం అందించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు చెలిమెల రాములు, డివిజన్ క్యాషియర్, మోపాల్ మండల అధ్యక్షులు బియ్య సాయినాథ్, మోపాల్ గౌరవ అధ్యక్షులు కర్రెన్న, ప్రధాన కార్యదర్శి గంగాధర్, క్యాషియర్ లక్ష్మణ్ , సాయిలు, నగేష్, గంగారాం పాల్గొన్నారు.

ప్రముఖ దర్శకుడు విశ్వనాథ్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారతదేశ సినీ పరిశ్రమలో తెలుగువారి పేరు చిరస్థాయిలో నిలిచిపోయేలా చేసిన ప్రముఖ దర్శకుడు కళా తపస్వి, పద్మశ్రీ కే. విశ్వనాథ్ మరణం తీరని లోటని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఎన్నో మరపురాని చిత్రాలను, అనేక సందేశాత్మక చిత్రాలను రూపొందించిన గొప్ప దర్శకులు విశ్వనాథ్ అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్కర్ భూపతిరావు ఆధ్వర్యంలో కళా తపస్వి, బ్రాహ్మణ బంధువు, ప్రముఖ తెలుగు పరిశ్రమ దిగ్గజం పాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ, దర్శకులు విశ్వనాథ స్మృతికి నివాళ్లు అర్పించారు. వినాయక్ నగర్‌లోని బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో

కోశాధికారి కిరణ్ దేశముఖ్, పండరి సత్యనారాయణ, చంద్రశేఖర్, గోవింద్ రావు దేశముఖ్, లక్ష్మి నారాయణ భరద్వాజ్, మల్లికార్జున్ రావు, ఘనాపాటి మధుసూదనశర్మ, పురుషోత్తమ్ రావు, సురేష్ శర్మ, అరుణ్ కుమార్, ప్రకాష్ కులకర్ణి, మణికంఠ శర్మ, అప్పల కిష్టయ్య, రామానుజ చార్య, వెంకట వరద చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ తిరుమల గార్డెన్‌లో శుక్రవారం జరిగిన 9వ వార్డు కౌన్సిలర్ కవిత కాశిరాం సోదరుని కుమారుని పెండ్లి వేడుకలో ఎమ్మెల్యే సతీమణి రజితరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామ గురడి రెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన 21 వ వార్డు కౌన్సిలర్ లిక్కి శంకర్ కుమారుని పెండ్లి వేడుకల్లోనూ ఆమె పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినీత పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్న, బీఆర్ఎస్ నాయకులు కాందేష్ శ్రీనివాస్, పండిత్ పవన్, ప్రేమ్, ఆకుల రాము, ఇట్టెడి నర్సారెడ్డి, గంగా మోహన్ చక్రు ,అయ్యప్ప శ్రీనివాస్, గడ్డం మల్లారెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఫైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని గుర్జగుంట గ్రామంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న వ్యాధి నివారణ కిట్లను గ్రామ సర్పంచ్ కందడి మనోహర రమేష్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బోధకాల వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం పంపిణీ చేసిన ఐదు రకాల వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక, ఏఎన్‌ఎం యాదమ్మ, నాయకులు రమేష్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, వ్యాధిగ్రస్తులు, ఆశావర్కర్ పాల్గొన్నారు.

మున్సిపల్ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మున్సిపల్ శాఖ మంత్రి కె.టి.రామారావును కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులు, ఎల్లారెడ్డి మున్సిపల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని వివిధ పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన పనులకు కేటీఆర్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత, నిజామాబాద్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ వి.జి గౌడ్‌తో కలిసి శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



కన్నుల పండువగా.. కల్యాణోత్సవం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. స్వామివారి విగ్రహమూర్తులను వేద పండితుల సమక్షంలో ఆలయంలో భాజా భజంత్రీల మధ్య స్వామివారిని ఊరేగింపు అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. భక్తుల సౌకర్యం మేరకు అష్టముఖి కోనేరు వద్ద, ఆలయంలో భారీకేడ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మదాయ శాఖ ఈవో వేణు, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీపురం సాయిలు, జూనియర్ అసిస్టెంట్ రఘు, సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ సభ్యులు మంద సంజీవ్ కుమార్, ధర్మకర్తలు సరోజినీ దేవి నరసయ్య, లక్ష్మి, వేద పండితులు శ్రీరంగం కొండమాచార్యులు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఈఎల్‌టీపీకు ఎంపికైన పాల్వంచ పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మాచారెడ్డి మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాజశ్రీ ఆంగ్ల మాధ్యమంలో ఈఎల్‌టీపీ ఫలితాలలో జిల్లాలో మొదటి స్థానం సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. దీంతో జిల్లా విద్యాధికారి రాజు ఆంగ్ల ఉపాధ్యాయురాలైన ఇందిరాను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగదాంబ, సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని యాచారం గ్రామంలో జగదాంబ, సంత్ సేవాలాల్ మహరాజ్ 34వ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయంలో అమ్మవారిని, బాపు సేవాలాల్‌ను ప్రత్యేక అలంకరణలో పూజించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సుభాష్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మదన్ మోహన్, ఎల్లారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు పైల్లా కృష్ణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు జాముున రాథోడ్ అమ్మవారిని, సంత్ సేవాలాల్, బాపు రామారావును దర్శించుకుని పూజలు చేశారు.

సర్పంచ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోధన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ అర్చన సూర్యకాంత్ వాగ్మారే, జైతాపూర్ సహకార సంఘం డైరెక్టర్ నాయిని బలరాం, కిసాన్ ఆగ్రో దుకాణ యజమాని హైమద్, నాయకులు ఎల్లయ్య యాదవ్, జోగ్గారి రాములు తదితరులు పాల్గొన్నారు.

వాటరింగ్‌డేలో మొక్కలకు నీళ్లు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రఖండి వాటరింగ్ డేలో ఎంపీడీవో నరేష్‌తో కలిసి సర్పంచ్ సంజీవ్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేష్ ఆకస్మికంగా సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, సర్పంచ్ సంజీవ్ పటేల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జుక్కల్ మండల కేంద్రంలో రోడ్డుకిరువైపుల గల చెట్లకు నీరు పోశారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

తహసీల్దార్ ఆకుల శేఖర్ ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై గత నెల 26న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అర్చన సూర్యకాంత్ వాగ్మారే, సర్పంచులు లక్ష్మీ రాజేందర్‌రెడ్డి, పొట్టోళ్ల సాయిలు, నాయకులు పాషా తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ ఆకుల శేఖర్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించారు.

కంటి వెలుగు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ సంతోష్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు క్యాంపును గ్రామ ప్రజ లంతా సద్విని యోగం చేసుకోవాలని మద్నూర్ మండలంలోని కొడిచెర సర్పంచ్ సంతోష్ పటేల్ గ్రామస్తులను కోరారు. కొడిచెర గ్రామంలో కంటి వెలుగు క్యాంపును సర్పంచ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం కంటి వెలుగు క్యాంపులను నిర్వహిస్తుందన్నారు.



క్యాంపు ప్రారంభిస్తున్న సర్పంచ్

వడ్డీ లేని రుణం ఉత్తమాటే !



రాజంపేట్ పోరులో పాల్గొన్న డ్వాక్రా సంఘాల సభ్యులు

పత్తాలేని పావలా వడ్డీ

- తీసుకున్న రుణాలకు మిత్తికిమిత్తి కడుతున్న మహిళా సంఘాల సభ్యులు
- ఒక్కరు చెల్లించకున్నా.. సంఘం మొత్తంపై భారం
- ప్రత్యేక రాష్ట్రంలోనూ మహిళా సంఘాలకు మొండి చేయి

'మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తా' అని హామీనిచ్చి గద్దెనెక్కిన అప్పటి టీఆర్ఎస్ ప్రస్తుత(బీఆర్ఎస్) ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల నుంచి నయా పైసా కూడా చెల్లించలేదు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా పావలా వడ్డీ చెల్లించే వారిమని.. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న రుణాలకు రూపాయి మిత్తి కట్టి ఇబ్బందులు పడుతున్నామని మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత గతంలో తీసుకున్న రుణాలకు 2014 నుంచి 2018 వరకు పావలా వడ్డీ రుణాలను 2021 ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. తద్వారా మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో 16,939 డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాలున్నాయి. ఒక్కో గ్రూపులో 10 నుంచి 15 మంది సభ్యులుగా ఏర్పడి, సంఘానికి పేరు పెట్టుకొని సీసీల ద్వారా ఐకేపీ కార్యాలయంలో తమ సంఘం పేరు నమోదు చేసుకుంటారు. అనంతరం సంఘం సభ్యులు తమకు కావాల్సిన రుణాలను బ్యాంకులు, సెర్ప్ ప్రాజెక్టు పథకంలో భాగంగా స్త్రీనిధి రుణాలు మహిళా సంఘాలలో ఎవరైనా రుణాలు తీసుకొని ప్రతినెల ఒక్క రూపాయి వడ్డీతో చెల్లిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 పైసలు చెల్లిస్తే, మిగతా రూ.25పైసలు సంఘం సభ్యులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళా సంఘాలు కడుతున్న రూపాయి మిత్తి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి. కానీ 8 సంవత్సరాల నుంచి వడ్డీ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత గతంలో 2014 నుంచి 2018 వరకు పావలా వడ్డీ రుణాలను 2021 ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. ఇక 2018 నుంచి నేటి వరకు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను చెల్లించాల్సి ఉండగా.. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. పావలా వడ్డీ సైతం చెల్లించనేలేదు. దీంతో మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలకు ఒక్క రూపాయి మిత్తితో బ్యాంకులకు చెల్లిస్తున్నారు. ఏదైనా ఇబ్బందులు ఏర్పడి ఒక్క నెల చెల్లించకున్నా.. లేదా ఆ గ్రూపులో ఉండే కొందరు సభ్యులు చెల్లించకున్నా.. మొత్తం సభ్యులపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. దీంతో మిత్తికి మిత్తి చెల్లించాల్సి వస్తోందని మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆశచూపి.. హామీమరిచి..

ఎన్నికలకు ముందు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం.. వడ్డీ లేని రుణాలను అందజేస్తామని మహిళా సంఘాలకు ఆశ చూపింది. ఎన్నికల్లో గెలిపొంది గద్దెనెక్కిన తర్వాత హామీని విస్మరించింది. వడ్డీలేని రుణాలు కాదు కదా.. పావల వడ్డీ రుణాలను సైతం చెల్లించడం లేదని మహిళా సంఘాల సభ్యులు అంటున్నారు. దీనిపై సంఘాల సభ్యులు వడ్డీ లేని రుణాలు చెల్లించాలని ధర్నాలు, వినతిపత్రాలు అందజేసినా వారి గోడు ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో చేసేదేమీ లేక బ్యాంకులు, శ్రీనిధి రుణాలను రూపాయి మిత్తితో చెల్లించాల్సి వస్తోంది.

జిల్లాకు చెల్లించాల్సింది ఇంత..

2018 నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 103కోట్ల 95లక్షల 65వేలు రూపాయి వడ్డీని మహిళా సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఒక్క భిక్కనూర్ మండంలోని డ్వాక్రా గ్రూప్ మహిళ సంఘాలకు రూ.9 కోట్ల 26 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంది.



భిక్కనూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

వడ్డీ రుణాలను తక్షణమే చెల్లించాలి



డ్వాక్రా గ్రూప్ మహిళలకు వడ్డీ లేని రుణాలను చెల్లిస్తానని నాలుగు సంవత్సరాల వరకు నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా గ్రూప్ మహిళలకు వడ్డీ చెల్లించాలని తెలిపారు.

- సంతోషి, మహిళా సంఘం సభ్యురాలు, రాజంపేట్ మండలం పొందుర్తి గ్రామం.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా గ్రూప్ మహిళలకు చెల్లించాల్సిన వడ్డీని తక్షణమే చెల్లించాలి. చాలీచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్న డ్వాక్రా మహిళలపై భారం మోపద్దని తెలిపారు.

- సంధ్య, మహిళా సంఘం సభ్యురాలు, రాజంపేట్ మండలం శివాయిపల్లి గ్రామం.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ
- భవానీపేటలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గరీబున్నిసా నయీమ్ అన్నారు. శుక్రవారం మండలంలోని భవానీపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంధుల జీవితాల్లో కొత్త వెలుగు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని రెండో విడత ప్రారంభించినట్లు తెలిపారు. దృష్టిలోపమున్న వారు కంటి సమస్యలున్నవారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కండ్లు కనబడలేక.. అంధాకారంలో ఉన్నవారు.. ఆర్థిక స్తోమత లేక ప్రయివేట్ ఆస్పత్రిలో చూపించలేకపోతున్నారని అందుకు ఈ కంటి వెలుగు ఎంతో దోహదపడుతుందన్నారు. మొదటిరోజు భవానీపేటలో 103 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 24 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అదేవిధంగా లింగంపేట్‌లో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 38 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుతోట నర్సమ్మ ఉపసర్పంచ్ కొలిమి కుమార్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, లింగంపేట సింగల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సురేందర్, మండల వైద్యాధికారి హిమబిందు, కంటి వైద్యాధికారులు సంగీత, అమల, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును ప్రారంభిస్తున్న దృశ్యం

లారీ డ్రైవర్ నిర్లక్ష్యం.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-భిక్కనూర్

లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వ్యక్తి మరణించిన ఘటన మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన లింగారెడ్డి (46) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై కామారెడ్డి వైపు వెళ్తున్న సమయంలో ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద ముందు వెళ్తున్న లారీ సడన్‌గా బ్రేక్ వేయడం వలన లారీ వెనుక ద్విచక్ర వాహనంపై ఉన్న లింగారెడ్డి లారీని ఢీకొనడంతో హెల్మెట్ ఉన్నా తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాయాలైన వ్యక్తిని కామారెడ్డి ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ తరలించి లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ గాంధీగౌడ్ తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.



మృతిచెందిన డ్రైవర్

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

మహిళా సంఘం సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు బ్యాంకు సేవలను కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కెనరా బ్యాంకు హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ కేహెచ్ పట్నాయక్ అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ భవనాన్ని చీఫ్ జనరల్ మేనేజర్ కె.హెచ్.పట్నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెనరా బ్యాంకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల రుణాలు, మహిళా సంఘం సభ్యులకు అందిస్తున్న రుణాలు సకాలంలో ఖాతా దారులకు బ్యాంకు ద్వారా సేవలు అందజేస్తున్నామని, బ్యాంకులో వివిధ ఫిక్స్ డిపాజిటు, తదితర సేవలు వినియోగదారులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.5 కోట్ల రుణ వితరణ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, ఎంపీపీ కానకంటి శారద నాగరాజ్, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ నరసయ్య, డీఆర్‌డీఓ పీడీ సాయన్న, శ్రీనివాస్, కెనరా బ్యాంక్ మేనేజర్ సంతోష్ కుమార్ గౌడ్, ఐకేపీ మహిళలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న పట్నాయక్

వరిలో కాండం తొలుచు పురుగు

నవతెలంగాణ-రామారెడ్డి

వరికి కాండం తొలుచు పురుగు ఉధృతంగా ఉందని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంట పొలాల్లో వరి పంటను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ.. వరిలో కాండంతో పురుగు నివారణకు ఎకరానికి కార్తఫ్ హైడ్రోక్లోరైడ్, ఎకరానికి 400 గ్రాములు లేదా క్లోరంత్ర నిలి ప్రోల్ 100 గ్రాములు పిచికారీ చేయాలని, ఉల్లి కోడ్ సోకిన వరి పంటలకు ఫిప్రోనిల్ 0.6 జీ గులకలు 4 కిలోలు, లేదా ఫిప్రోనిల్ 0.3 జీ గులకలు 8 కిలోలు చల్లుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి రాకేష్, రైతులు భానూరి నర్సారెడ్డి, తోట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న అధికారి

వరికి తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

- విస్తీర్ణ అధికారి ప్రశాంత్‌కుమార్

నవతెలంగాణ-లింగంపేట్

వరి పంటకు తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పర్మల్ల గ్రామ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు వరిలో ముఖ్యంగా మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు రైతులు.. కార్‌టాప్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రాములు ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అదేవిధంగా వరిలో ఈ పిలకలు పెట్టే దశలో ఉల్లికోడు వస్తుందని వివరించారు. ఈ ఉల్లికోడు నివారణకు 4జీ గులికలు ఎకరాకు 8కిలోల చొప్పున ఇసుకలో కలిపి చల్లాలన్నారు. అదేవిధంగా ఉల్లికోడు నివారణకు నీటి యాజమాన్య పద్ధతులు కచ్చితంగా రైతులు పాటించాల్సి ఉంటుందని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు పడుతున్న రైతులు కచ్చితంగా కేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు. సమావేశంలో పర్మల్ల సర్పంచ్ పర్వయ్య, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొడబోయిన శ్రీనివాస్, రైతుబంధు మండల సమితి మెంబర్ సాయికుమార్, వార్డు మెంబర్ జగతి రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధి రాములు, రైతులు గంగారెడ్డి, శ్రీనివాస్, బాల పోచయ్య, దుర్గయ్య, కృష్ణ, సిద్ధ రాములు, లక్ష్మయ్య, శివరాం, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి సహకరించాలి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-భిక్కనూర్

రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని నూతన ఎమ్మార్వో ప్రేమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వోను సిద్ధరామేశ్వరనగర్ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సిద్ధరామేశ్వరనగర్ గ్రామస్తులు భూమలింగం, సిద్ధరాములు, యాదగిరి, నర్సింలు, సిద్ధరాములు, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలు ఏర్పాటు చేయాలి

- ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

హరితహారం కోసం గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపూర్, జల్లిపల్లి, మంబోజిపేట, కొండాపూర్, మంబోజిపేట తండాలో నర్సరీలు, క్రీడా ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో ఏయే మొక్కలు నాటాలో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందస్తుగా నర్సరీలో ఉన్న ప్లాస్టిక్ కవర్లలో ఏ రకం మట్టి నింపుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతీ క్రీడ ప్రాంగణానికి బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఏపీవో తులసిరామ్, టీఏ రాజు, క్షేత్ర సహాయకులు సాయగౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బకాయిలు విడుదల చేయకుంటే ఆమరణ దీక్ష

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మహిళ సంఘాలకు రావాల్సిన బకాయి నిధులు విడుదల చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం అన్ని మండలాల మహిళలతో కలిసి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టారు. జిల్లా కేంద్రంలోని గంజ్ మార్కెట్ నుంచి ధర్మశాల, ఇందిరాచౌక్, రైల్వే కమాన్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు సుమారు 6 వేల మంది మహిళ సంఘాల సభ్యులతో భారీ ర్యాలీ చేపట్టారు. నిజాంసాగర్ చౌరస్తాలో బహిరంగ సభలో వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు రావాల్సిన శ్రీనిధి, అభయహస్తం, వడ్డీలేని రుణాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-ఆర్మూర్

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా కార్యదర్శి యస్. దుర్గాప్రసాద్, ఏరియా అధ్యక్షుడు ఎల్.అనిల్‌ను అర్ధరాత్రి ప్రజాపంథా కార్యాలయం పై దాడిచేసి వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. . వారిని బేషరతుగా విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) వి.ప్రభాకర్ జిల్లా నాయకుడు బి.దేవారం డిమాండ్ చేశారు. విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కారం చేయాలని, మెస్ చార్జీలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడితే కేసీఆర్ పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

యూనివర్సిటీకి 500 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర బడ్జెట్లో యూనివర్సిటీకి 500 కోట్లు కేటాయించాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చెయాలని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్ చేశారు. శుక్రవారం యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలికలకు నూతన వసతి గృహాన్ని ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని పూర్తి చేయాలని, పీజీ విద్యార్థులకు 3వేల రూపాయలు ఫెలోషిప్ ఇవ్వాలని, యూనివర్సిటీలో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని, క్రీడలకు గ్రౌండ్ ఏర్పాటుచేయాలని, వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, క్రీడలకు ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేయాలని క్యాంటీన్ ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకూ జరిగిన తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధిపై వీసీ శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. యూనివర్సిటీ ప్రతినిధులు సూరజ్ ,రవి, ఆర్సాస్, మనోజ్, యశ్వంత్, ప్రసన్నపాల్గొన్నారు.

పని కల్పిస్తున్న

ఉపాధి చట్టం రద్దుకు బీజేపీ కుట్ర

- క్రమంగా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తోంది
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్


ర్యాలీలో పాల్గొన్న నాయకులు

గ్రామీణ నిరుపేదలకు పని కల్పిస్తూ ఆర్థికంగా భరోసా ఇస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బడ్జెట్‌లో క్రమంగా నిధులు తగ్గిస్తూ.. చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తుందని మండిపడ్డారు. చట్టం అమలుకు నిధులు పెంచి మరింత పటిష్టం చేసి పేదలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వం, మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో లక్ష కోట్లతో మొదలైన ఈ చట్టం అమలుకు.. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం రూ.60వేల కోట్లను మాత్రమే కేటాయించిందని తెలిపారు.

2021 కరోనా సమయములో భారత దేశ పేద ప్రజలను ఆదుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే దిశగా బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని.. చట్టాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా సోనియా గాంధీ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పిస్తూ వారి బతుకులలో కాంగ్రెస్ వెలుగులు నింపినట్టు తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఉపాధి హామీ ద్వారా కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల గుండెల్లో ఉంటుందని కుట్రతో దీన్ని నిర్వీర్యం చేయడం మొదలుపెట్టారని, పేదల పొట్టలు కొట్టి తన మిత్రులైన అదాని, అంబానీ కడుపులను బీజేపీ ప్రభుత్వం నింపుతుందని దుయ్య బట్టారు. నాలుగేండ్లుగా బడ్జెట్లో నిధులు తగ్గించు కుంటూ వస్తూ పూర్తిగా రద్దు చేసే దిశలో ప్రయాణిస్తున్న బిజెపికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, గుడుగుల శ్రీనివాస్, కామారెడ్డి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరని సందీప్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నౌసీలాల్, బిబిపేట్, రాజంపేట, రామారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్, యాదవ్ రెడ్డి, నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-జుక్కల్



పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని జుక్కల్ ఎంపీవో యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ రవిపటేల్ ఆధ్వర్యంలో జేపీఎస్ గంగాధర్ ఇంటిపన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి పన్నుల బకాయిలు చెల్లించాలని, పన్నులు కట్టడం వలన తిరిగి గ్రామాభివృద్ధికి నిధులను వాడుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపీవో, సర్పంచ్, జేపీఎస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-జుక్కల్



గ్రంథాలయం నూతన భవన నిర్మాణం కోసం ఖండేభల్లూర్‌లో సర్పంచ్ మహనంద శివరాజ్ దేశాయి, ఎంపీడీవో నరేష్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సహకారంతో ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి రూ.ఐదు లక్షల వ్యయంతో నిర్మాణం పనులను భూమిపూజ చేశామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, సర్పంచ్, ఉపసర్పంచ్ వీరేశం, బీఆర్ఎస్ గ్రామ నాయకుడు శివరాజ్ దేశాయి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ గృహాలను ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాలతో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీటీసీ ఉషాగౌడ్ శుక్రవారం పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని సోమార్‌పేట్ దగ్గర నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ గృహాలను 300పైగా రెండు నెలల్లో పనులు పూర్తి అవుతాయని సంబంధిత శాఖ అధికారి తెలిపారు. గృహాలను తనిఖీ చేసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుల్లో అర్హులైన వారికి ఇవ్వనున్నట్టు చైర్మన్ వివరించారు. త్వరలో సంబంధిత అధికారులు వార్డుల్లో అర్హులైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్‌ల పరిశీలనలో జెడ్పీటీసీ ఉషాగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ ఎరుకల సాయిలు, ఎంపీటీసీ సంతోష్, కోఆప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్, రాజు, రామప్ప, బర్కత్, అరవింద్‌గౌడ్ తదితరులున్నారు.

కలెక్టర్‌ను కలిసిన పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్


కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న పలువురు

నిజామాబాద్‌కు బదిలీపై వచ్చిన నూతన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును పలువురు పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు. విద్యార్థుల సమస్యల మీద ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ అండ్ బి కే ఎస్ సిఇసి సభ్యులు బట్టి చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజమల్లన్న, బీవీఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ బట్టు, ఎస్ఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి, జిల్లా నాయకులు సాయికుమార్, పవన్, వీణ తదితరులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్..

నిజామాబాద్ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అడ్వైజర్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ విద్యా వర్ధిని కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పీడీఎస్ యూ అధ్యక్షుడు సంతోష్, ఉపాధ్యక్షుడు శివ సాయి మాట్లాడుతూ నూతన బాలికల వసతిగృహం నిర్మించాలని, స్పోర్ట్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, స్పోర్ట్స్ పరికరాలు తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, హాస్టల్లో స్టడీ టేబుల్స్ కుర్చీలు తీసుకురావాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అక్షయ్, ఆకాష్, గంగోలి, అశ్విత్, శేషు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కులాలను ఓబీసీలో చేర్చాలి

నవతెలంగాణ-నవీపేట్

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా గుర్తించిన 17 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ కేంద్రమంత్రి రాందాస్ అథావళే కు శుక్రవారం బీసీ కులాల ప్రతినిధులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 17 కొత్త బీసీ కులాలను గెజిట్లో చేర్చారని కానీ కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం వల్ల తమ పిల్లలు కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రవేశాలు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని తెలిపారు. త్వరలోనే కేంద్రం స్పందించి సమస్యను పరిష్కరిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఓడ్ కుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో 17 కులాల అధ్యక్షులు మోహన్ చవాన్, ఓడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పవార్ కైలాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, బైలు కమ్మర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమాజీ సాలుంకే, అహిర్ యాదవ్ సంఘం నాయకులు అరుణ్ యాదవ్, సారకుల నాయకులు ప్రవీణ్, వేదాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుని కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన టీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు మామిడిపల్లి మల్యాల నర్సారెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనవెంట మెడిదల రవిగౌడ్, పండిత్ పవన్, అయ్యప్ప శ్రీనివాస్, గంగమోహన్ చక్రు, నర్మె నవీన్, ఖందేశ్ శ్రీనివాస్, మల్లారెడ్డి, మహేష్ తదితరులున్నారు.

శ్మశానవాటిక కబ్జా నుంచి కాపాడాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ మున్సిపల్ పరిధిలోని దుద్యాల్ తర్పాలోని సర్వే నంబర్ 370లో స్మశానవాటిక కోసం మున్నూరు కాపులకు 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కేటాయించిన 24 గంటల భూమిని ప్రస్తుతం కొంతమంది ఆక్రమిస్తూ స్మశాన వాటికను కబ్జా చేస్తున్నారని , దానిని తక్షణమే ఆపాలని మున్నూరు కాపు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. గతంలోనే రెవెన్యూ అధికారిగా ఉన్న ఆర్డీవో రాజేశ్వర్ స్మశాన వాటిక కోసం 24 గంటల భూమిని కేటాయించారని అన్నారు.

అట్టి భూమి నేడు అన్యాక్రాంతం కావడంతో కొందరు సమానుల తొలగిస్తే మట్టితో చదును చేయడం చేస్తున్నారని, అంతేకాకుండా దాని పక్కనే గల పంట కాలువ పూడ్చివేస్తున్నారని ఆరోపించారు. సుమారు 600 ఎకరాలకు సాగునీరు అందించే ఈ పంట కాలువ పూడ్చడం వలన రైతులకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందని వాపోయారు. ఈ అక్రమ కబ్జాపై ఆర్డీవోకు ఫిర్యాదు చేశామని, అధికారులు స్పందించి సర్వే చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు సాయిలు, లింగారాం, పెద్దకాపు సాయిలు, పోశెట్టి, నాగనపల్లి సాయిలు, గంగాధర్, నర్సయ్య, శ్రావణ్, ధర్మయ్య ఉన్నారు.

జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. 34వ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన-2023 పోటీలు ప్రభుత్వ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జనవరి 27 నుండి 31 వరకు కేరళలోని త్రిచూర్‌లో నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ కంజెన్స్ విభాగంలో వ్యర్థాల నుండి సంపద (వెల్త్ ఫ్రం వేస్ట్) అనే అంశంపై గైడ్ టీచర్ మధు వి.కె. ఆధ్వర్యంలో 9వ తరగతి చదివే కె. వంశీకృష్ణ, పి.వ్యాయి పాల్గొని నాల్గవ స్థానాన్ని పొంది జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. పర్యావరణానికి హాని కలిగించే వ్యర్థ ప్లాస్టిక్ వస్తువుల నుండి ఇంధనాన్ని తయారుచేసే విధానాన్ని తమ ప్రయోగం ద్వారా ఈ ప్రదర్శనలో వివరించారని కరస్పాండెంట్ ప్రభాదేవి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కార్యదర్శి డా. అమృతలత, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపాల్ పి.విజేత ప్రత్యేకంగా అభినందించారు.

అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి


కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న చందర్‌నాయక్

కంటి వెలుగు కార్యక్రమంలో అందరు కంటి పరిక్షలకు చేయించుకోవాలని డీఆర్‌డీఏ, డీఆర్‌డీఓ పీడీ చందర్ నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని దేవనగర్ క్యాంప్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు, నర్సరీని ఎంపిడిఓ గోపి బాబు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పిడి చందర్ నాయక్ మాట్లాడుతూ కంటి పరీక్షలు చేయిం చుకుంటే అవసరం ఉన్నా వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారని వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ సాయిలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యూసుఫ్, ఉపసర్పంచ్- బుచ్చమ్మ కార్యదర్శి శ్రీవాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

ఆపరేషన్ స్మైల్‌లో 48మంది గుర్తింపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలో 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన బాలురు, బాలికలు, బాలకార్మికులను గుర్తించి వారిని వారి తల్లి దండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించనట్టు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కె. ఆర్. నాగరాజు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా జనవరి ఒకటినుంచి 31వరకు వరకు నిజామాబాద్ కమిషనరేట్‌లో నుంచి వచ్చిన పూర్తి వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. నిజామాబాద్ డివిజన్లో 20, ఆర్మూర్ డివిజన్ లో 12, బోధన్ డివిజన్‌లో 16 మంది పిల్లలు పట్టుబడ్డారని తెలిపారు. ఇందులో ఒక్కటి మాత్రమే ఎఫ్ఐఆర్ చేశామన్నారు. వివరాలు తెలిపిన వారికి పోలీస్ కమీషనర్ కార్యాలయంలో కమిషనర్ కె.ఆర్. నాగరాజు ప్రశంసా పత్రాలు రివార్డులు ఇస్తూ అభినందించారు.

రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మెళకువలను ఉపయోగించి క్రమశిక్షణతో అందరు కలిసి కట్టుగా రాణించి రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శోభన్ బాబు అన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో పది రోజులుగా జరుగుతున్న రాష్ట్ర సీనియర్ మహిళల సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5 నుండి 9 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరీలో జరగనున్న 44వ సీనియర్ జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపాలి అన్నారు. పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ గోదావరి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్, మర్కంటి సుజాత, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, పాఠశాల పీఈటీ నల్లూరి లత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్సీకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అశాస్త్రీయమైన పరిపాలన వల్ల ప్రజలపై అన్ని రకాల పన్నుల భారాలు మోపుతున్నాయని బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే ఏప్రిల్ నుండి యూనిట్‌కి 30 పైసల చొప్పున ప్రతి నెల విద్యుత్ వినియోగదారులపై భారం వేయుటకు విద్యుత్ డిస్కమ్ లకు ఈఆర్సి అనుమతి ఇస్తుందన్నారు. ఒకవైపున కరెంటు కోతలు విధిస్తూ ప్రజలపై విద్యుత్ ఛార్జిల బారాన్ని మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కరెంటు చార్జీలు ఎత్తివేయాలని, పగలు 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, ఏ సి డి ఛార్జిలని ఉపసంహరించాలని, వసూలు చేసినవి వినియోగదారుల ఖాతాలో జమచేయాలని డిమాండ్‌చేశారు. 2015 నుంచి డిస్కమ్‌లలో ఉన్న లోటు రూ.16,110 కోట్ల రూపాయల భారం వేసేందుకు ఇస్తున్న అనుమతులను ఈఆర్సీ వెనుకకు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదంటే ప్రజందోళనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. బిఎల్ఎఫ్ నాయకులు మేత్రి రాజశేఖర్, డి.రాజు, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.


13నుండి సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్షలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సి, బీబీఏ (సిబిసిఎస్)మొదటి సంవత్సరం, 1వ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 13 నుండి ప్రారంభమవుతాయని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని, పూర్తి వివరాలకు విద్యార్థులు వెబ్ సైట్ ని సంప్రదించాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో నివాస గృహం దగ్ధమై నిరాశ్రయులైన పెద్ది నారాయణ కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను మండల అధ్యక్షులు కట్ట సంజీవ్ ఆధ్వర్యంలో పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రమాదం జరిగినా తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సంత లింగారెడ్డి, గోపిడి శేఖర్, పెద్ది నవీన్, తెడ్డు రాజేశ్వర్, పెద్ది సృజన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

- విజ్ఞాన్ హై స్కూల్ 30వ వార్షికోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్


నృత్యంతో అలరిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని నిజామాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. నగరంలోని విజ్ఞాన్ హై స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం పెద్దఎత్తున నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు ఈ మూడు నెలల సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు చెప్పినట్టు చదువుకొని నిర్భయంగా పరీక్షలు రాసి తల్లిదండ్రులకు జిల్లాకు విద్యాసంస్థకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యాభివృద్ధిలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకంగా ఉందని అన్నారు. విద్యను అందించడమే కాకుండా గణనీయంగా నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. డీఈవో ఎన్‌వి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. యాన్యువల్ డే సంబరాలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగితీయటానికి ఉపయోగపడతాయని ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విజ్ఞాన్ యాజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ వారి సూచనలను పాటిస్తూ వారి అడుగుజాడల్లో నడిచి విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని విశిష్ట అతిథిగా హాజరైన నిజామాబాద్ ఏసిపి వెంకటేశ్వర్ ఆకాంక్షించారు. అంతకుముందు విచ్చేసిన యాంకర్ మృదుల, జబర్దస్త్ ఫేమ్ రాము విద్యార్థులను తమ అద్భుతమైన మాటలతో అలరించారు. విద్యార్థుల నృత్యపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా విజ్ఞాన్ హై స్కూల్ పాఠశాల యాజమాన్యం కవిత, జయ సింహ గౌడ్ మాట్లాడుతూ.. విజ్ఞాన్ హై స్కూల్ అనేది ఒక చక్కటి వాతావరణంలో అందరినీ ప్రేమతో స్వాగతించి విద్యార్థి విద్యనభ్యసించే కేంద్రం, ప్రతి విద్యార్థికి సాధ్యమైనంత ఉత్తమ విద్యను అందించడానికి మేము కట్టుబడి వుండి పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా చేయడమే తమ పాఠశాల లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు అలక కిషన్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, పాఠశాల అధ్యాపకరం బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JDUGE AT KOTHAGUDEM.
O.S.NO. 205/2022

Between :
Samanthula Satyanarayana .....Plaintiff
AND
Argi Rama Krishna ....Defendant

NOTICE

To,
Argi Rama Krishna, S/o. Laxman Rao, Age : 43 yrs, Occu : Helper in Railway Department, O/o. Railway Station, Nizamabad Town and District, Telangana State.

That the above named plaintiff filed the suit against you for recovery of money basing on the promissory note executed by you. The above case is posted to **27-02-2023** for your appearance before the above said Hon'ble court.

Hence, you are hereby directed to appear before the above said court at **10.30 AM on 27-02-2023** either in person or through your counsel, failing which the matter will be decided in your absence.

(By order of the Court)
ARIKALA RAVI KUMAR
Advocate - District Court
Kothagudem
Bhadradri Kothagudem Dist.
Kothagudem Telangana State.
Dt.3-2-2023 Cell : 9440181575

PUBLIC NOTICE

This is to inform the general public and all financial institutions that one Smt. Dabbeta Jyothi W/o Narsimulu, aged about (50) years, Occ: House Wife, R/o H. No: 6-15-203, Sanjevaiah Colony, NIzamabad, that the below mentioned schedule property is owned by the above person, who got the Schedule Property with boundaries, from her Donor Sri Dabbeta Narsimulu S/o Yellaiah. And the same property she is now offering towards security for availing Housing Loan by creating Mortgage over the same infavour of my client company **TATA** Capital Housing Finance Limited, Nizamabad Branch.

Schedule of Property with its "Registered Gift (Settlement) Deed Doc. No. 902/2022, Dated: 21-01-2022" pertaining to the "The Existing Tin Shed Roofed House with Open Place, bearing Municipal H. No: 6-15-361, admeasuring total area: 68.02 Sq. Yards or 56.87 Sq. Meters, and Tine Shed Roofed Plinth area: 441.75 Sq. feet, Situated in Ward No. (6), Block No (15) at SANJEEVAIAH COLONY, Nizamabad, within the Municipal Corporation of Nizamabad, Registration Sub-District and Registration District Nizamabad ".

As Bound By:
NORTH : 18'-0" Wide Road.
SOUTH : House of Konda Ashok.
EAST : House of Anuradha.
WEST : 15'-0" Wide Road.

Hence the General Public and financial institutions are hereby informed that, whoever, having any claim, right or any sort of right over the said property and the said documents, the same may be informed to the undersigned within (07) days from the date of publication of this notice.

Date: 03-02-2023.
Nizamabad.

R. Sri Rama Goud,
Advocate,
3-3-198, Maisamma Street,
Kotagalli, Nizamabad.
Cell No. 9440415406.